# సింగిల్ పేజీ కథలు

**నేను ఆ ఊరి బ్యాంక్‌లో బ్రాంచ్ మేనేజర్‌గా చేరిన కొద్దిరోజులలో ఈ ఊళ్లో ఒక ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందాను- ఏ చెట్టూ లేని చోట ఆముదం మొక్కే మహావృక్షమైనట్లు! ఆ ఊళ్లో ఉన్నది ఒక్కటే బ్యాంక్ కనుక వ్యాపారస్థులతోనూ, ఉద్యోగస్థులతోనూ బాగా చనువేర్పడింది.**

ఊళ్లో ఏ కార్యక్రమం జరిగినా ముఖ్య అతిథిగా పిలుస్తూండేవారు. 'ఆస్థాన విద్వాంసుడిలా ప్రతీ ఫంక్షన్‌కీ నేనే వస్తే బాగుండదు. మరొకర్ని ఎవరినైనా పిలవండి' అని చెప్పినా వినిపించుకునేవారు కాదు.

ఆ ఊళ్లో (అంతర్జాతీయంగా పేరుగల) ఒక క్లబ్ వుండేది. ఆ క్లబ్బులో చేరమని ఒత్తిడి చేసేవారు. పనుల ఒత్తిడి తగ్గాక చేరతానని చెప్తూ వాయిదాలేస్తూ వచ్చాను.

''పోనీ మా క్లబ్బు చేపట్టే సేవా కార్యకలాపాలు కొన్నిరోజులు మీరు గమనించండి. మీరు పూర్తిగా సంతృప్తి చెందిన తరువాతే చేరవచ్చు'' అన్నారు క్లబ్బు సభ్యులు- నేను అలా వాయిదాలేస్తూ ఉండడం చూసి.

కాదనలేక వాళ్ల సలహాని అంగీకరించాను.

★ ★ ★

పెండింగ్ పనులు పూర్తిచేసుకోవచ్చని ఆరోజు ఆదివారమైనా బ్రాంచి తెరిచి నా కేబిన్లో పనిచేసుకుంటున్నాను.

పది గంటలౌతుండగా క్లబ్బు సెక్రటరీ హడావిడిగా వచ్చాడు.

''ఆదివారం కూడా ఇంట్లో ఉంటారని ఇంటికెళ్లాం. మీరిక్కడ ఉన్నారని చెప్పారు'' అన్నాడు నా ఎదురుగా కూర్చుంటూ.

''పెండింగ్ వర్క్ కొంత క్లియర్ చేద్దామని ఈరోజైనా ఇలా వచ్చాను. ఏమిటి విశేషం'' అన్నాను.

''ఈరోజు 'ఐ కేంప్' కండక్ట్ చేస్తున్నాం. పరిసర గ్రామాల నుండి కళ్ల పరీక్ష చేయించుకోడానికి చాలామంది వస్తారు. వాళ్లకి ఉచితంగా కంటి పరీక్షలు చేయించి మందులూ, కళ్లజోళ్లూ పంపిణీ చేస్తాం. ప్రతీనెలా మొదటి ఆదివారం కంటివైద్య నిపుణులు వస్తారు ఈ పరీక్షలు చేయడానికి. ఈ ఖర్చంతా మా క్లబ్బే భరిస్తుంది.

## అసలు సంగతి

ఈరోజు 'ఐ కేంప్'ని మీరు ప్రారంభించాలి'' అన్నాడతను.

అతని ధోరణి చూస్తే వదిలిపెట్టేలా కనబడలేదు. నాకు బయలుదేరక తప్పలేదు.

ఆ ఊరి హైస్కూల్లో జరుపుతున్నారు 'ఐ కేంప్'. మేం ఇద్దరం అక్కడకి చేరేసరికి సుమారు ముప్ఫయి నలభైమంది పేషెంట్లు అప్పటికే చేరుకున్నారు. ఇద్దరు డాక్టర్లూ, ఒక నర్సూ, కొందరు క్లబ్బు సభ్యులూ మాకోసమే ఎదురుచూస్తున్నట్టు కనిపించారు. నన్ను సాదరంగా ఆహ్వానించి డాక్టర్లకి పరిచయం చేశాడు క్లబ్బు అధ్యక్షుడు. ఎవరో కూల్‌డ్రింక్స్ తెచ్చి ఇచ్చారు. డాక్టర్ల పక్కనే కుర్చీలో కూర్చుని వారితో మాటల్లో పడ్డాను. మార్చినెల కావడం వలన ఎండ తీక్షణంగా ఉంది.



మేం మాట్లాడుకుంటూండగా బక్కచిక్కిన పేషెంట్లు ఇద్దరు మాదగ్గరకి వచ్చి ''బాబయ్యా, ఆకలౌతుంది. ఎల్లిపోవాలి. పరీక్ష సేసేత్తే ఎల్లిపోతాం. సానాదూరం నుండి వచ్చినాం'' అన్నారు.

వాళ్లని చూస్తూంటే జాలేసింది నాకు. పాపం ఇద్దరూ ముసలివాళ్లు. కడుపులు లోపలికి చొచ్చుకుపోయి వెన్నుపూసని తాకేట్టున్నాయి. అసలు పేషెంట్లందరూ ఇంచుమించు వృద్ధాప్యంలో ఉన్నవారే!

''ఒక్క పది నిముషాలు కూర్చోండి. చూసేస్తారు'' అన్నాడు క్లబ్బు సభ్యుడొకడు వాళ్లని మాదగ్గరనుండి దూరంగా నడిపించి తీసుకెళ్తూ. కూల్‌డ్రింక్ తాగాలనిపించలేదు నాకు. మర్యాదగా ఉండదని కొంచెం తాగి ఉంచేశాను.

''పేషెంట్లు వచ్చారు. డాక్టర్లూ వచ్చేసారుగా! మరి ఆలస్యం దేనికి?'' అన్నాను నా వెనుక కూర్చున్న క్లబ్బు సెక్రటరీతో.

''ఆ.. అంతా సిద్ధమేనండీ. ఇదిగో... పత్రికా విలేకరుల కోసం చూస్తున్నాం. వాళ్లు రాగానే ప్రారంభించేద్దాం'' అతడన్న మాటలకి కలుక్కుమంది నా మనసు!

★ ★ ★

మండు వేసవిలో ఉధృతమైన వర్షాలూ, నవంబరులో తుపానులూ- గత నాల్గైదేళ్లనుండీ కోస్తావాసులు చూస్తూనే ఉన్నారు. ఆనవాయితీగా ఈ సంవత్సరం కూడా మే నెలలో నాలుగు రోజులు ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురిసింది. మామూలు రోజుల్లో ఒక్క నీటిచుక్కైనా లేని ఏరు ఎగువ ప్రాంతాల్లో పడిన కుంభవృష్టికి పొంగి పొరలి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కొన్ని గ్రామాల్ని ముంచేసింది.

ప్రభుత్వ యంత్రాంగం సహాయ కార్యక్రమాలు హుటాహుటిన చేపట్టినా కొన్ని గ్రామాల్లో ప్రజలు ఆహారం అందక అలమటిస్తూనే ఉన్నారట.

వర్షాలు తగ్గుముఖం పట్టాక తమవంతు సహాయ కార్యక్రమం క్లబ్బు సభ్యులు చేపట్టారు. వరద బాధితులకు పంచడానికి పాతబట్టలూ, దుప్పట్లూ సేకరించారు. మొదటి రోజు ఆహారం- పులిహోర పొట్లాలు పంచడానికి నిశ్చయించారు. రెండుబస్తాల బియ్యం వార్చి ఆ ఊరి దేవాలయం మండపం మీద పులిహోర కలిపి పొట్లాలు కట్టడం ప్రారంభించారు. నేను క్లబ్బు సభ్యుణ్ణి కాకపోయినా వారి కోరిక మేరకు వారితో చేరాను.

వర్షం పడిన తర్వాత కాస్తున్న ఎండ! దానికి తోడు రోహిణీకార్తి. తొమ్మిదో గంటకే చురుక్కుమంటోంది ఎండ! పొట్లాలు కట్టడం అయిపోయింది. ఆ ఉదయం ఫలహారంగా అందరం ఒక్కొక్క పొట్లాం విప్పుకుని తినేశాం. తర్వాత పొట్లాలన్నింటినీ అట్టపెట్టెల్లో సర్ది లారీ

ఎక్కించాం. రెండు జీపులు కూడా రీతోపాటు
రెడీగా ఉంచాం. ఇక బయలుదేరడవే తరువాయి!

దేవాలయంలో మరో మండప మీద భగవ
ద్గీత ప్రవచనాలు కొనసాగుతున్నాయి వర్షాల వలన
నాలుగు రోజులూ ఆగిపోయిన ప్ర నాలు ఆరో
జునుండి పునఃప్రారంభించబడ్డాయి చెప్తున్నావిడ
గొంతు చాలా శ్రావ్యంగా వినవస్తోంది

''ఎండ తీక్షణం అవుతోంది. క్కడ జనం
ఆహారం దొరక్క ఆకలితో అల్లా పోతున్నారు.
త్వరగా తెమలండిక'' కొందరు తొ ౦ర పెడుతు
న్నారు. ''ఇలా ఆలస్యం చేస్తే మ ాళ్లు కొంత
మంది గీతాప్రవచనాలు వినడానికి జారుకునేటట్టు
న్నారు. చూస్కోండి మరి'' అని హెచ్చరిక చేస్తు
న్నారు కొందరు.

సెక్రటరీ కాలుగాలిన పిల్లిలా తిరుగుతూం
డడం చూసి ఇదివరకే అనుభవం ఉండడం వలన
అతణ్ణి పక్కకి పిలిచి అడిగాను. ''ఎందుకు
ఆలస్యం? పత్రికా విలేకర్ల కోసమా మన నిరీ
క్షణ?'' అని.

''అబ్బెబ్బే! వాళ్లకోసం కాదండీ. వాళ్లు
ప్రభుత్వ వాహనాల్లో ఎప్పుడో వెళ్లిపోయారు. మా
క్లబ్బు బేనర్లు రాయడానికిచ్చాం. అవింకా రాలేదు.
లారీకి, జీపులకీ కట్టాలిగా! అవి రాగానే బయలుదే
రిపోదాం...'' అంటున్న అతని మాటలకి మరో
సారి విస్తుపోవడం నావంతయింది.

'అభిసంధాయ తు ఫలం- దంబార్థమపి చైవ
యత్- ఇజ్యతే భరత శ్రేష్ట- తం యజ్ఞం విద్ధి
రాజసం'

(అర్జునా! ఫలాన్ని ఆశిస్తూనో, డంబం కోసమో
చేయబడేది రాజకీయ యజ్ఞమని తెలుసుకో)

- గీతాప్రవచనాలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయ్.

**-యం. యస్. వి. గంగరాజు**
**(బరంపురం)**

# అయస్కాంతం

**"వస్తామండీ! థాంక్స్. ఓ బుని మా**
**కాలేజీలో చేర్పిస్తారుగా" అ టూ మళ్లీ**
**మళ్లీ నమస్కారాలు చేసు మారుతీ**
**జెన్‌లో వెళ్లిపోయాడు బ్లో అ వుట్ రెసిడె**
**న్షియల్ విద్యాసంస్థ అధినేత యాదగిరి.**


టీపాయ్ మీద వారు అందించి స్వీట్స్,
ఇంపోర్టెడ్ వాల్‌క్లాక్, ఇరవై వేల రు ాయ
లున్న జీపబ్యాగ్ వంకే విస్మ ంగా
చూస్తూండిపోయింది ఉమాదేవి. మన
అబ్బాయి వాళ్ల స్కూల్లో చదవలేద దా?
గవర్నమెంటు స్కూల్లోనేగా చది డు''
అడిగింది భర్తను.

''ఉమా! వాళ్లది రెసిడెన్షియల్ విద్యా
సంస్థ. ఇంటర్మీడియట్‌లో అడి న్‌కు
నలభై వేలు తీసుకుంటారు. అటు ంటిది
మన కిరణ్‌కు ఫ్రీ సీటు ఇస్తామన్నార మన
వాడి ఫోటో వాళ్ల ప్రచారానికి వాడు ంటా
మన్నారు. సరేనన్నాను. వీడు చది గవ
ర్నమెంట్ స్కూల్ వారు వీడి ోటో
పేపర్లో వేసి పబ్లిసిటీ ఇవ్వరు ంకదా
మనమే ఖర్చుపెట్టుకోవాలి. అబ్బా ం కష్ట
పడ్డాడు. పదవ తరగతి పరీక్షల్లో ాల్గవ
ర్యాంకు సాధించాడు. అంతా భగ తుడి
దయ. సరే! ఈ సరుకులన్నీ తీసి ోపల
పెట్టు. ఎవరైనా చూస్తే అసూ ౦పడ
తారు.''

మధ్యతరగతి కుటుంబానికి ందిన ఉమా,
శంకరరావుల ఏకైక కుమారుడు కి ణ్ పదవ తర
గతి పరీక్షల్లో ర్యాంకు సాధించడం వారి ఆనం
దానికి అవధులు లేవు.

★ ★ ★

పళ్ల మార్కెట్‌లో అరటిపం కొనుక్కొని
వస్తున్న శంకరరావు, ఎదురుగా రిక ోంచి కట్టలు
కట్టలుగా విసుర్తున్న కరపత్రాలను చూసి ఆగిపో
యాడు. కిందపడిన ఒక కరపత్రం చేతిలోకి తీసు
కుని చూసి ఆనందించాడు. చిరునవ్వులు చింది
స్తున్న కిరణ్ ఫోటోతోపాటు మరికొందరి
ఫోటోలు కూడా అందంగా ముద్రించి, వారు తమ
సంస్థలోనే చదివి ర్యాంకులు సాధించారని, వారి
హాల్ టికెట్ల నెంబర్లు కూడా వేశారు. శంకరరావు
కొంతదూరం నడిచేసరికి రోడ్డుమీద చెల్లాచెదు
రుగా విసిరేసివున్న కరపత్రాలు, వాటిమీదనుండి
నడిచి వెళ్ళిపోతున్న జనాన్ని చూసి హృదయం కల



చివేసింది. తన ఆశాజ్యోతి కిరణ్ ఫోటో మీద
ఎవరో బురదతో వున్న చెప్పులతో నడిచి
పోయారు. చాలా అందంగా కలర్‌లో ముద్రించిన
ఆ పత్రాల మీద వారి పనుల హడావుడిలో నడిచి
వెళ్ళిపోతున్నారు. శంకరరావు భారమైన హృద
యంతో ఇంటికి చేరేసరికి ఉమాదేవి ఎదురై...
ఏమిటి అలా వున్నారని అడిగింది.

ఏమీ లేదని చెప్పి అన్యమనస్కంగానే భోజనం
చేసి బజారునుండి తెచ్చుకున్న మిఠాయి కిళ్ళీ
పొట్లం విప్పాడు. కిళ్ళీ నోట్లో వుంచుకొని కాగితం
అవతల పడెయ్యబోయి ఒకసారి పరికించి చూసి
అవాక్కైపోయాడు. బ్లో అవుట్ విద్యాసంస్థ వారి
కరపత్రం. కిరణ్ ఫోటోకి కిళ్ళీరంగు అంటుకొని
అసహ్యంగా వుంది. మరొకసారి అతని హృదయం
భారంగా మూలిగింది.

★ ★ ★

మర్నాడు ప్రొద్దునే హెయిర్ కటింగ్ సెలూన్‌కి
వెళ్ళాడు శంకరరావు. వెంకట్రావు హెయిర్ కట్
చేసి, షేవింగ్‌కు శంకరరావు గడ్డానికి క్రీమ్
పట్టించి కబుర్లు చెబుతూ షేవ్ చేస్తున్నాడు. షేవ్
చేసిన క్రీమ్ నురగను చిన్న
పేపర్‌పై రుద్ది తిరిగి షేవ్ చేయసాగేడు.

పేపర్ చూసిన శంకరరావు నిశ్చేష్టుడైపో
యాడు. బ్లో అవుట్ విద్యాసంస్థవారు ప్రచు
రించిన కరపత్రాన్ని ముక్కలుగా చేసి ఒక
దారానికి గుచ్చాడు వెంకట్రావు. కిరణ్ ఫోటో
సగానికి చింపి వుంది. కింద అతని హాల్
టికెట్ నెంబరు వుంది. గబగబా షేవింగ్
ముగించుకుని ఇంటిముఖం పట్టాడు శంకర
రావు. రేయింబవళ్ళు కష్టపడి, చదివి ర్యాంక్
సాధించిన తన కొడుకుని అంగడిలోని వస్తు
వుగా విక్రయించాడు. ఫలితం వాడి ఫోటోను
కొందరు కాలితో తొక్కి వెళ్ళిపోతున్నారు.
కిళ్ళీలకు కవర్ పేపర్‌గా, చివరకు సెలూన్
లలో వేస్ట్ పేపర్ స్థాయికి దిగజారిపోయింది.
వెంటనే ఒక నిర్ణయానికొచ్చాడు.

స్నానం ముగించి బట్టలు వేసుకుని బ్లో
అవుట్ విద్యాసంస్థకు వెళ్ళాడు. యాదగిరి ఇచ్చిన
గిఫ్ట్‌మనీ అతనికి తిరిగి ఇచ్చేసి కిరణ్ వాళ్ళ విద్యా
సంస్థలో చేరడని, ఇకముందు తన కొడుకు ఫోటో
కరపత్రంలో వేయొద్దని చెప్పి ఇంటిముఖం
పట్టాడు. ఒక పెద్దపని దిగ్విజయంగా పూర్తిచేసిన
ఆనందం, నెత్తిమీదున్న బరువును దించుకున్న
ఫీలింగ్ అతనికి కలిగి తేలికపడిన హృదయంతో
ఇంటిదారి పట్టాడు శంకరరావు.

**-ఎమ్. రాజారమ్య (పెనుగొండ)**